


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 15-08-2026 | సంపుటి - 31 | సంచిక - 83 | రూ : 4 | పేజీలు: 8


## ప్రతి విద్యార్థికీ
# సంపూర్ణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్

**ముందస్తుగానే రూ.2,400 కోట్ల నిధులు సిద్ధం**

- చదువు గొప్పదనాన్ని 150 ఏళ్ల క్రితమే చాటిన జ్యోతిబా ఫులె దంపతులు
- విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు సంపూర్ణంగా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఏటా రూ.2,400 కోట్లు ముందస్తుగా బ్యాంకు ఖాతాల్లో వేసేందుకు సిద్ధం చేసుకున్నామన్నారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని హెచ్‌ఎండీఏ మైదానం సమీపంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ శుక్రవారం ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిబా ఫులె, సావిత్రీబాయి ఫులె విగ్రహాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. చదువుతోనే మన తలరాతలు మారతాయని 150 ఏళ్ల క్రితమే నిరూపించిన జ్యోతిబా ఫులె దంపతుల స్ఫూర్తితో మనం ఎదగాలని సూచించారు. "ప్రతి సంవత్సరం మీరు అడక్కుండానే ఫీజు రీయింబర్స్‌మెంట్ మీ ఖాతాల్లో జమచేస్తాం. ఎవరివద్దా మీరు చేయి చాపాల్సిన పనిలేదు. ఉన్నతంగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.

**స్ఫూర్తిని రగిలించే నెక్లెస్ రోడ్ కూడలి**

రాజధాని నగరంలో స్ఫూర్తిని రగిలించే ప్రాంతంగా నెక్లెస్‌రోడ్ కూడలి మారింది. ఒకవైపు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు జ్యోతిబా ఫులె దంపతుల విగ్రహాలు, కూడలిలో ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు విగ్రహాలు ఉన్నాయి. కష్టాలు, బాధలున్నవారు ఎవరైనా సరే...ఇక్కడికి వస్తే చాలు... సమాజ నిర్లక్ష్యం నుంచి రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ **తరువాయి 2లో**

## రాష్ట్రపతి ప్రసంగం
# దేశ బలానికి నిదర్శనం: ప్రధాని

- రాష్ట్రపతి ప్రసంగం దేశ సుస్థిరతను ప్రతిబింబిస్తోందన్న ప్రధాని
- గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రస్తావించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మహిళలు, యువత, పేదల సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రస్తావన
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు సమిష్టి కృషికి పిలుపు



ఢిల్లీ, ఆగస్టు 14 : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ఆలోచనలు దేశ బలానికి, ప్రతి భారతీయుడి ఆకాంక్షలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని స్పందించారు. "స్వాతంత్ర్య **తరువాయి 2లో**

## గోదావరి పుష్కరాలకు
# రూ. 1,000 కోట్లు

- సెప్టెంబర్ మొదటి వారం నుంచి పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం
- రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక అధికారుల నియామకం
- పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్‌బోర్డ్
- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి,

**తరువాయి 2లో**

# రాష్ట్రపతి ముర్ము సందేశం

## వికసిత భారత్, పేపర్ లీక్‌లపై కీలక వ్యాఖ్యలు



2లో

- రేపు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం
- జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధనకు సమష్టిగా కృషి చేయాలని పిలుపు
- ఉగ్రవాదులకు 'ఆపరేషన్ సిందూర్' గట్టి సందేశం పంపిందన్న ముర్ము
- పరీక్షల విధానంలో పారదర్శకతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ
- గడిచిన పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి
- దేశంలో మావోయిజం అంతం కావడం ఒక చరిత్రాత్మక విజయమన్న రాష్ట్రపతి

# 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు

## పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక



- సింధు జలాల ఒప్పందంపై హెచ్చరించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- ఇది తమ దేశానికి 'రెడ్ లైన్' అని వ్యాఖ్య
- తీవ్రంగా స్పందించిన భారత రాజకీయ పక్షాలు
- దుస్సాహసాలకు పాల్పడితే భూమండలంపైనే లేకుండా పోతారని ఘాటు హెచ్చరిక
- ఉగ్రవాదం ఆపేవరకు ఒప్పందం పునరుద్ధరణ అసాధ్యమని భారత్ స్పష్టం

ఢిల్లీ : సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ చేసిన బెదిరింపు వ్యాఖ్యలపై భారత రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తుడిచిపెడతామని పార్టీలకతీతంగా నేతలు ముక్తకంఠంతో హెచ్చరించారు.సింధు జలాల అంశం తమ **తరువాయి 2లో**

## ఆదిత్యఎల్1 అద్భుత పరిశోధన..
# సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

- భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు
- ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం
- సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు



- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి

**2లో**

## బంగ్లాదేశ్‌కు భారత రైల్వే కోచ్‌లు..
# పదేళ్ల తర్వాత సరఫరా పునఃప్రారంభం



- దాదాపు దశాబ్దం తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ కోచ్‌ల సరఫరా పునఃప్రారంభం
- తొలి విడతగా 19 అత్యాధునిక బ్రాడ్ గేజ్ కోచ్‌ల డెలివరీ పూర్తి
- మొత్తం 200 కోచ్‌ల కొనుగోలు ప్రాజెక్టులో ఇది ఒక భాగం
- బంగ్లా రైల్వేలో పాత కోచ్‌ల స్థానంలో కొత్తవి ప్రవేశ పెట్టడమే లక్ష్యం
- బంగ్లా ప్రభుత్వం, యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు నిధులతో ప్రాజెక్టు

దాదాపు ఒక దశాబ్ద కాలం విరామం తర్వాత భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు ప్యాసింజర్ రైల్వే కోచ్‌ల సరఫరా మళ్లీ ప్రారంభమైంది. ఇందులో భాగంగా, 19 అత్యాధునిక బ్రాడ్‌గేజ్ ప్యాసింజర్ కోచ్‌లతో కూడిన మొదటి బ్యాచ్‌ను సరిహద్దు ద్వారా బంగ్లాదేశ్‌కు పంపినట్లు అక్కడి స్థానిక మీడియా శుక్రవారం వెల్లడించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేదిగా నిలుస్తోంది.

**తరువాయి 2లో**

# ప్రతి విద్యార్థికీ సంపూర్ణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్

హైదరాబాద్, ఖైరతాబాద్, న్యూస్‌టుడే : ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు సంపూర్ణంగా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఏటా రూ.2,400 కోట్లు ముందస్తుగా బ్యాంకు ఖాతాల్లో వేసేందుకు సిద్ధం చేసుకున్నామన్నారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని హెచ్‌ఎండీఏ మైదానం సమీపంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ శుక్రవారం ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిబా ఫులె, సావిత్రీబాయి ఫులె విగ్రహాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో సీఎం ప్రసగించారు. చదువుతోనే మన తలరాతలు మారతాయని 150 ఏళ్ల క్రితమే నిరూపించిన జ్యోతిబా ఫులె దంపతుల స్ఫూర్తితో మనం ఎదగాలని సూచించారు. ''ప్రతి సంవత్సరం మీరు అడక్కుండానే ఫీజు రీయింబర్స్‌మెంట్ మీ ఖాతాల్లో జమచేస్తాం. ఎవరివద్దా మీరు చేయి చాపాల్సిన పనిలేదు. ఉన్నతంగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.

**స్ఫూర్తిని రగిలించే నెక్లెస్ రోడ్ కూడలి**

రాజధాని నగరంలో స్ఫూర్తిని రగిలించే ప్రాంతంగా నెక్లెస్‌రోడ్ కూడలి మారింది. ఒకవైపు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు జ్యోతిబా ఫులె దంపతుల విగ్రహాలు, కూడలిలో ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు విగ్రహాలు ఉన్నాయి. కష్టాలు, బాధలున్నవారు ఎవరైనా సరే...ఇక్కడికి వస్తే చాలు... సమాజ నిర్లక్ష్యం నుంచి రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహం కనిపిస్తుంది. క్రమశిక్షణ తప్పిన పాలకులను శిక్షించేందుకు మనకు ఇచ్చిన వజ్రాయుధం ఓటుహక్కు గుర్తుకు వస్తుంది. అంటరానితనం, ఆకలి కేకలతో సతమవుతున్న ప్రజలకు పోరాట స్ఫూర్తిని నేర్పించి సామాజిక విప్లవాన్ని సృష్టించిన ఫులె దంపతుల విగ్రహాలు కనిపిస్తాయి. ఆదర్శపురుషుడు జ్యోతిబా ఫులె 136 సంవత్సరాల క్రితం చనిపోయినా ఆయన ఆలోచనలను ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నాం. పదేళ్లు అధికారంలో ఉన్నవారు బీసీలకు గొర్రెలు, బర్రెలు ఇచ్చి కాసుకోమన్నారు. దళిత సోదరులను చెప్పులు కుట్టుకోమన్నారు. ఈ పరిస్థితులు మార్చేందుకే బీసీల సంక్షేమం కోసం కులగణన చేపట్టాలని నిర్ణయించాం. రాష్ట్రంలో బర్రెలు, చేపలు, గొర్రెలకు లెక్కుంది..బీసీ సోదరులకు మాత్రం లేదు. అందుకే ఏట్లో ఏసినా లెక్కగట్టి వేయాలని బీసీ కులాల గణన చేపట్టాం. మా ప్రయత్నాలను మాజీ ముఖ్యమంత్రులు, మంత్రులు అడ్డుకున్నారు. కోర్టులో పిటిషన్లు వేశారు.అయినా గణన చేపట్టాం. దేశంలోనే సామాజిక న్యాయం అమలుచేస్తున్న తొలి రాష్ట్రంగా చరిత్ర సృష్టించాం. జనగణన సమయంలో కులగణననూ చేయాలని కేంద్రానికి సవాల్ విసిరాం.

**పోటీ పెరిగింది... నైపుణ్యాలు పెంచుకోండి..**

ఉద్యోగాలు రావాలంటే డాక్టర్, ఇంజినీర్ సర్టిఫికెట్ ఉంటే సరిపోదు.. మేం చదువుకునేటప్పుడు ఫస్ట్‌క్లాస్‌లో పాసైతే చాలా గొప్ప. ఇప్పుడు నూటికి నూరు మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులు లక్షల్లో ఉంటున్నారు. పోటీ పెరిగింది.. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుంటే.. ఉద్యోగాలు ఇచ్చేవారు ఎర్రతివాచీతో స్వాగతం పలుకుతారు. అందుకే పది పూర్తయ్యాక ఏటీసీల్లో సాంకేతిక విద్యను నేర్చుకోవచ్చు. నర్సింగ్ విద్య పూర్తిచేస్తే.. జర్మనీలో ఉద్యోగాలు వస్తున్నాయి. నెలకు రూ.రెండు లక్షల జీతం ఇస్తున్నారు. మీరు నైపుణ్యాలు పెంచుకుంటే జపాన్, జర్మనీ, కొరియా దేశాలకు పంపించే జిమ్మేదారి మీ రేవంతన్నది. చదువుతో పాటు క్రీడల్లో రాణించి మెడల్స్ తీసుకువస్తే నగదు, నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలిస్తాం''అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**భాజపాకు బుద్ధి చెప్పాలి: పొన్నం**

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తిస్తూ ఇంకా మనువాద పద్ధతులను అమలు చేస్తున్న భాజపాకు బుద్ధిచెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తే ఆ సభా ప్రాంగణాన్ని భాజపా నాయకులు శుద్ధి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడం కోసం ఫులె దంపతులు చేసిన కృషి చిరస్మరణీయమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ నెల 19న సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు కట్టించి ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం

(మొదటిపేజీ తరువాయి)

దినోత్సవ వేళ రాష్ట్రపతి చాలా ఉత్తేజకరమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఆమె ఆలోచనలు మన దేశ శక్తిని, ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. వికసిత భారత్ నిర్మాణం కోసం పునరంకిత భావంతో పనిచేయడానికి ఆమె సందేశం మనందరికీ స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, తన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ గత దశాబ్ద కాలంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారతదేశం వేగవంతమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించిందని తెలిపారు. "వికాస్ మరియు విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) సమన్వయంతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. 'వికసిత భారత్ @ 2047' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, యువత, పేదలు, రైతుల సంక్షేమ పథకాలను రాష్ట్రపతి ప్రముఖంగా ప్రస్తావించారు. గత పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' కింద సుమారు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో వారి భాగస్వామ్యం పెరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, వారి శక్తితో స్టార్టప్ వ్యవస్థ దేశ స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

## బంగ్లాదేశ్‌కు భారత రైల్వే కోచ్‌లు.. పదేళ్ల తర్వాత సరఫరా పునఃప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కోచ్‌లను పంజాబ్‌లోని కపుర్తలా రైల్ కోచ్ ఫ్యాక్టరీ (RCF)లో తయారు చేశారు. బంగ్లాదేశ్ రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే లక్ష్యంతో 200 కొత్త ప్యాసింజర్ కోచ్‌లను కొనుగోలు చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ సరఫరా జరిగింది. బంగ్లాదేశ్‌లోని 'డైలీ సన్' పత్రిక కథనం ప్రకారం, ఈ కొత్త కోచ్‌ల రాకతో నైరుతి ప్రాంతంలో, ముఖ్యంగా పద్మ రైలు వంతెన మీదుగా నడిచే రైల్వే సేవలు మరింత సమర్థవంతంగా, నమ్మకంగా మారనున్నాయి. మొత్తం 200 బ్రాడ్‌గేజ్ కోచ్‌ల కొనుగోలు కోసం బంగ్లాదేశ్ 2022లో ఒక ప్రాజెక్టును ప్రారంభించింది. దీని అంచనా వ్యయం 1,704.66 కోట్ల బంగ్లాదేశ్ టాకాలు కాగా, ఇందులో దాదాపు 1,331 కోట్ల టాకాలను యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (EIB) రుణంగా సమకూరుస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ రైల్వే, భారత ప్రభుత్వ రంగ సంస్థ రైట్స్ లిమిటెడ్ (RITES) మధ్య ఈ ఏడాది మే నెలలో ఢాకాలో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, రైట్స్ సంస్థ కేవలం కోచ్‌లను సరఫరా చేయడమే కాకుండా, వాటి డిజైన్, విడిభాగాలు, సిబ్బందికి శిక్షణ వంటి సాంకేతిక సహాయాన్ని కూడా అందించాల్సి ఉంటుంది. కోచ్‌ల సరఫరాకు 36 నెలలు, ఆ తర్వాత 24 నెలల వారంటీ వ్యవధి ఉంటుంది. అయితే, 2022 మార్చిలో ప్రాజెక్టుకు ఆమోదం లభించినా, ఒప్పందం కుదరడానికి రెండేళ్లకు పైగా సమయం పట్టింది. తాజాగా ఒప్పందం అమల్లోకి రావడంతో కపుర్తలా ఫ్యాక్టరీలో తయారైన తొలి బ్యాచ్ బంగ్లాదేశ్‌కు చేరింది. ఈ బ్యాచ్‌లో 3 ఏసీ స్లీపర్ కోచ్‌లు, 3 ఏసీ చైర్ కార్లు, 11 నాన్‌ఏసీ చైర్ కార్లు, 2 పవర్ కార్లు ఉన్నాయి. చివరిసారిగా 2015 16లో భారత్ 120 కోచ్‌లను బంగ్లాదేశ్‌కు సరఫరా చేసింది. చాలా కాలంగా పాత కోచ్‌లతో ఇబ్బందులు పడుతున్న బంగ్లాదేశ్ రైల్వే, ఈ కొత్త కోచ్‌లతో తమ సేవలను మెరుగుపరచుకోవాలని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు.. పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

దేశానికి "రెడ్ లైన్" అని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత నేతలు గట్టిగా బదులిచ్చారు. పాకిస్థాన్ తన గడ్డపై నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, "భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే పనిచేస్తుంది. అసలు పాకిస్థాన్ స్థాయి ఎంత? ప్రపంచంలో ఏ శక్తి ఉన్నా సరే.. మేము మా ప్రయోజనాల కోసమే పనిచేస్తాం, వాటిని దృఢంగా కాపాడుకుంటాం" అని తేల్చిచెప్పారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్.పి. సింగ్ పాకిస్థాన్‌ను విమర్శిస్తూ, "గతేడాది జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పరిస్థితి ఏమైందో షెహబాజ్ షరీఫ్ మరిచిపోయి ఉండొచ్చు. వారి ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు ఎలా ధ్వంసమయ్యాయో గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు ఎలాంటి దుస్సాహసానికి ప్రయత్నించినా, పాకిస్థాన్ ప్రపంచ పటం నుంచే శాశ్వతంగా కనుమరుగవుతుంది" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి బలమైన కారణం ఉంది. పాకిస్థాన్ వైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను బలిగొన్న దాడుల నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు కొనసాగించడం భారత్‌కు చాలా కష్టం" అని ఆయన వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్'లో మన భారత సైన్యం వారికి ఎరుపు, పసుపు, నీలం.. అన్ని రకాల లైన్లను ఎలా చూపించిందో మీరు చూసే ఉంటారు. కాబట్టి, పాకిస్థాన్ చెప్పేది భారత్ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. వారు చేసే ప్రతి పనికి వెయ్యి రెట్ల బలంతో గట్టి సమాధానం చెప్పే సామర్థ్యం భారత్‌కు ఉంది. ఈ విషయంలో యావత్ దేశం భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి అండగా నిలుస్తుంది" అని ఐఏఎన్ఎస్‌కు తెలిపారు.ఇటీవల, అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ, 1960లో సద్భావన, స్నేహ స్ఫూర్తితో ఈ ఒప్పందం కుదిరిందని, కానీ గత 50 ఏళ్లుగా పాకిస్థాన్ ఈ స్ఫూర్తిని నాశనం చేసిందని పేర్కొన్నారు. ఒప్పందాన్ని నిలిపివేయడం అనేది పాకిస్థాన్ ప్రవర్తన వల్ల ఇప్పటికే నాశనమైన

## గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు 2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్ 1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.

## ఆదిత్యఎల్1 అద్భుత పరిశోధన..
## సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య ఎల్ 1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్యఎల్ 1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ) కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్ఫియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. సూర్యుడి నుంచి వెలువడే సౌర జ్వాలలు (సోలార్ ఫ్లేర్స్), కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ) వంటి తీవ్రమైన సౌర తుపానులకు కరోనానే పుట్టినిల్లు. ఈ ప్రక్రియలో సూర్యుడు భారీ పరిమాణంలో శక్తిని, ఆవేశపూరిత కణాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తాడు. దీనివల్ల భూమిపై అరోరాల వంటి అందమైన దృశ్యాలు ఏర్పడినప్పటికీ.. పవర్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నావిగేషన్ వ్యవస్థలు, శాటిలైట్లపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రొఫెసర్ రమేశ్ ప్రకారం, సూర్యుడు సాధారణంగా తక్కువ చురుకుగా ఉన్నప్పుడు రోజుకు రెండు నుంచి మూడు సీఎంఈలను విడుదల చేస్తాడు. అదే 11 ఏళ్ల సౌర చక్రంలో గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు రోజుకు పదికి పైగా తుపానులను సృష్టిస్తాడు. ఈ క్రమంలో నిరంతరం శక్తిని కోల్పోతున్నప్పటికీ, కరోనా తన అత్యధిక ఉష్ణోగ్రతను ఎలా నిలబెట్టుకోగలుగుతుందనేది శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. ఒకవేళ ఆ కోల్పోయిన శక్తి తిరిగి భర్తీ కాకపోతే, సూర్యుడు క్రమంగా చల్లబడిపోయి, సౌర వ్యవస్థ మొత్తం ప్రభావితమయ్యేది. ఆదిత్య ఎల్ 1 అందించిన డేటా, ఈ శక్తిని కరోనా ఎలా తిరిగి పొందుతుందో వివరిస్తోంది. సౌర తుపానుల ద్వారా శక్తిని కోల్పోయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ప్రక్రియల ద్వారా కరోనా తన ఉష్ణోగ్రతను పునరుద్ధరించుకుంటుందని భారత శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ సౌర భౌతిక శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, భూమిపై సాంకేతిక వ్యవస్థలను ప్రభావితం చేసే సౌర తుపానులను మరింత కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది.

## రాష్ట్రపతి ముర్ము సందేశం

(మొదటిపేజీ తరువాయి)

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. గడిచిన దశాబ్దంలో ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా దేశం వేగవంతమైన, సమ్మిళిత వృద్ధిని సాధించిందని కొనియాడారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని, అంతర్గత భద్రతలో సాధించిన విజయాలను, ఆర్థిక ప్రగతిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

**ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు**

ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పిస్తున్న దేశాలపై భారత్ తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను రాష్ట్రపతి ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్', సింధు జలాల ఒప్పందం నిలిపివేత వంటివి చరిత్రాత్మక నిర్ణయాలని అభివర్ణించారు. "ఆపరేషన్ సిందూర్ మన సైనిక దళాల అసమాన పరాక్రమానికి నిదర్శనం. ఉగ్రవాదంపై భారత సైన్యం ఎంత కచ్చితత్వంతోనైనా చర్యలు తీసుకోగలదని ఈ ఆపరేషన్ నిరూపించింది. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా, వారి చర్యల పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని ఇది గట్టి సందేశం పంపింది" అని ఆమె స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం దేశ ప్రయోజనాల రీత్యా, ముఖ్యంగా రైతుల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న కీలకమైన

## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు 'బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది. పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి.

# కోటి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

* **ఎడ్ బిడ్ తండా, ఎడ్ బిడ్, కిష్టాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**



ప్రజాస్ఫూర్తి , భైంసా : దశల వారిగా గ్రామీణ సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండాలో 32 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి భూమి పూజ, 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఎడ్ బిడ్ గ్రామం లో 30 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసి, 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, 20 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాలను ప్రారంభించారు. ముధోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం జరిగిందని, పనులు సైతం పూర్తి కావడం జరిగిందన్నారు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఇండ్ల మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడ్డ మాట వాస్తవమేనని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మూడు సంవత్సరాల కాలంలో పెద్ద మొత్తంలో నిధులు తేవడం జరిగిందని, రాబోయే రెండు సంవత్సరాల్లో అనుకున్న లక్ష్యం చేరుకునే విధంగా అభివృద్ధి చేపడుతామన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం లభించింది. మహిళా సమైక్య భవనాల నిర్మాణం కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు తో పాటు ఆయా మండలాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: రామభక్త భజన పరివార్ అధ్యక్షులు సతీష్ పటేల్ మెదక్ పట్టణంలో 15 ఆగష్టు 2026 శనివారం రోజున సాయంత్రం 05:30 ని॥లకు స్థలం: శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, చమాన్,లో రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగే సామూహిక భజన కార్యక్రమంలో హిందు బంధువులు అందరూ కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో విచ్చేసి భజన కార్యక్రమాన్ని విజయవంతం చేసి హిందువుల ఐక్యతను చాటుకుందామన్నారు. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి పృథ్వీ రాజ్, ప్రతాప్ రెడ్డి, కోశాధికారి రోహన్ గౌడ్,అభినయ్ చారి,కార్యదర్శి లోకేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ ఊరడి భరత్,నవీన్ గౌడ్ కార్యవర్గ సభ్యులు గుండు రమేష్, సాయిరాం ఎల్లంకి శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థుల డిజిటల్ తరగతుల కొరకు టీవీ విరాళం



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలం మహాగాం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా వార్డు సభ్యుడు అమెడ గజ్జారాం టీవీని విరాళంగా అందించారు. విద్యార్థుల డిజిటల్ అభ్యసనానికి, పాఠశాల విద్యాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ టీవీని అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కృష్ణ, ఉపాధ్యాయులు హరీష్, రాగిణి, అభిషేక్, శ్రీలతతో పాటు విద్యార్థుల తరపున గజ్జారాంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, సాయినాథ్, ఎల్దీ శంకర్, రఘుపతిరావు, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్రపై వ్యాసరచన పోటీలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: ఈ నెల 19న నిర్వహించనున్న యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా యువ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "దేశం కోసం యువత-దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్నత విలువలతో జీవిస్తూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, బుర్ర అభిజ్ఞ గౌడ్, అవినాష్, మనోజ్ తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన సీపీ ఎన్.శ్వేత



జనగామ, ప్రజాస్ఫూర్తి : వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శుక్ర వారం పట్టణంలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ బాధి తులకు అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్,న్యాయ సహా యం,వైద్య సేవలు, మానసిక పరామర్శ , పునరావాస చర్యల పై అధికారులతో సమీక్షించారు. కేంద్రానికి వచ్చే ప్రతి బా ధితుడిని సానుభూతితో,గౌరవప్రదంగా స్వాగతించి,వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు,చిన్నారులు,ఇతర బాధితు లకు ఒకే వేదికపై అన్ని సేవలు అందిస్తు న్న భరోసా కేంద్రాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని సీపీ సూచించారు.ప్ర తి కేసును నాణ్యతతో, వేగంగా పరిష్క రించేలా సంబంధిత విభాగాలు సమ న్వయంతో పనిచేయాలన్నారు. బాధి తుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అం దించాలని ఆదేశించారు. ఈ సందర్భన లో వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నా యక్,భరోసా కేంద్రం ఇన్ స్పెక్టర్ సువర్ణ, ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, ఇన్స్పెక్ట ర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ సుధా,లీగల్ అడ్వైజర్ దయామని,సపోర్ట్ పర్సన్స్ స్వాతి,అపర్ణ, సిబ్బంది సునీత, హరిత తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

* **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి , భైంసా: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రేపు జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన పోలీసు పరేడ్ మైదానం, ముఖ్యులు, ప్రజాప్రతినిధులు కూర్చునే స్థలాలు, సాంస్కృతిక ప్రదర్శనల విభాగాలు, తాగునీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమం, ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కార్డుల పంపిణీకి వచ్చే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు.సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వేడుకలు, పంపిణీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, అగ్నిమాపక అధికారి శివాజీ, డిఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల జీతాలు తగ్గిస్తే మున్సిపాలిటీ స్తంభిస్తుంది

* **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది కార్మికుల వేతనాల్లో కోత విధించే చర్యలను బీఆర్ఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాల కోతపై హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, జీవో నంబర్ 69 ప్రకారం వాటిని అమలు చేయాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. అయితే కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 152 మంది కార్మికులకు ఎలాంటి కోతలు లేకుండా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం ఒక్కో కార్మికుడి వేతనం నుంచి సుమారు రూ.1,000 నుంచి రూ.4,900 వరకు కోత పడే పరిస్థితి ఉందని గండ్ర వెంకట రమణారెడ్డి తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు, కుటుంబ ఖర్చులు పెరుగుతున్న సమయంలో వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం సరికాదన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, అవసరమైతే కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకుని 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో ఈరోజు సాయంత్రంలోగా కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించి, పాత పద్ధతిలో పూర్తి జీతాలు చెల్లించేలా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## హల్ద్వానీలో జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు మల్లికార్జున ఖర్గే పట్ల జరిగిన వివక్షపూరిత, అవమానకర చర్యను నిరసిస్తూ ఏఐసీసీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం, సత్యాగ్రహం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్, డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ పాల్గొని నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై బీజేపీ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో దేశంలోని సీనియర్ రాజకీయ నాయకులు,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పట్ల అవమానకరంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యంలో ప్రతి నాయకుడికి గౌరవం,మర్యాద ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్యవాదులు,కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ హల్ద్వానీలో మల్లికార్జున ఖర్గే పట్ల జరిగిన అవమానాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం,సామాజిక న్యాయం,గౌరవం వంటి విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. బీజేపీ నాయకులు తమ వైఖరిని మార్చుకుని ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్,మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు సమ్మీగౌడ్ ,మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్,గూడూరు మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నాయక్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్,జిల్లా నాయకులు,పట్టణ నాయకులు ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు జిల్లా డిసిసి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అరెస్టు చేశారు. ఘనపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రవినగర్ గ్రామానికి చెందిన తుర్పాటి రాజశేఖర్ (30) అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో సీసీఎస్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అతని వద్ద నిల్వ ఉంచిన సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రాజశేఖర్‌ను, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘనపురం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## బీజేపీ విద్వేశ వైఖరి దేశానికి ప్రమాదకరం

* **నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత**




ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఇటీవల ఉత్తరాఖండ్ లోని హల్ద్వాని పట్టణంలోని రాంలీలా మైదానంలో లక్షలాది మంది ప్రజల సమక్షంలో సభలో మాట్లాడారు.ఆ రాష్ట్రంలోని మసీదులు, దేవాలయాలు, చిన్న చిన్న దుకాణాల సముదాయ బాధితుల పక్షాన నిలబడి బీజేపీ వైఖరిని తప్పుబడుతూ మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. అయితే బీజేపీ రాంలీలామైదానాన్ని శుద్ధీకరణపేరుతో పాలతో నీళ్లతో శుభ్ర పరిచారు. ఇది బీజేపీ యొక్క "మనువాద" విభజన విద్వేషాన్ని తెలియజేస్తుంది. 80 సంవత్సరాల స్వాతంత్రం భారతదేశంలో ఇంకా ఇలాంటి కులమత విద్వేషాలను రెచ్చగొట్టడం బిజెపి సంకుచిత వైఖరిని తెలియజేస్తుంది. రాజ్యాంగం పై నమ్మకం లేని బీజేపీ మోడీ అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఏఐసీసీ ,టీపీసీసీ పిలుపుమేరకు నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ నుండి డిఇఓ ఆఫీస్ ముందు ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సత్యాగ్రహ ర్యాలీ నీ నిర్వహించారు. బిజెపి కి వ్యతిరేకంగా వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, మండల అధ్యక్షులు చింత ధనుంజయ్, ఎడ్ల ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి,పోసిరెడ్డి సంతోష్ రెడ్డి దొండ రమేష్,జిల్లా కార్యదర్శులు చర్లపల్లి గౌతమ్,దంనూరి అశోక్,మూచపోతుల శ్రీనివాస్,మధు ప్రసాద్, కాటం వెంకన్న,వేముల గోపీనాథ్,వవిల్ల దేవదాస్,జమ్మూ అశోక్, తోటకూరి పరశురాములు, కుర్పాటి గణేష్, గుడిపల్లి మహేశ్, బోడ అరుణ్,మట్టపల్లి నాగరాజు,బలం మహేష్, ఎండి అజీజ్, ఎండి ఫిరోజ్ ఖాన్,మధసు నరసింహ, బింగి మహేష్,గోలి అరవింద్,నాగార్జున, బోడ విజయ్, సూర ఆంజనేయులు,కత్తుల గణేష్, అనిల్ కుమార్,పులెంల సందీప్,రాజు, కేసని రాజు, కంపసాటి శ్రీనివాస్ యాదవ్,యాదగిరి, మల్లేష్, రాజేశ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్షకు సీఐటీయూ సంఘీభావం

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : సింగరేణి మారుపేర్లు , విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తూ లక్క శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ప్రారంభమైన ఆమరణ నిరాహార దీక్షకు సీఐటీయూ నాయకులు దీక్షా శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, కొత్తగూడెం బ్రాంచ్ సెక్రెటరీ విజయగిరి శ్రీనివాస్ సిఐటియు బృందంతో కలిసి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, సింగరేణి యాజమాన్యం మారుపేర్లు , విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వైవి, జివిఎన్ఆర్ , శ్రీనివాస్, రమేష్ బాబు , దనడా రాజు, కొల్లిపాక అన్వేష్, ఓం ప్రకాష్, సదానందం, షేక్ బాబర్, అశోక్, జక్కు శ్రావణ్, పిట్టల అనిల్ కుమార్, ఆకుల రవి, డిష్ బాబు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

* **రూ.3 లక్షలతో స్టేజ్ షెడ్ నిర్మాణం.. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ**

బోడుప్పల్, ప్రజాస్ఫూర్తి : విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి సాంస్కృతిక, క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా, మంద సంజీవరెడ్డి చొరవతో బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.3 లక్షల నిధులతో స్టేజ్‌పై రేకుల షెడ్ నిర్మాణం, అలాగే విద్యార్థులకు ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

* **విద్యార్థులకు అండగా.. సంస్థ సామాజిక బాధ్యత**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో



నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దుస్తులను అందజేశారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా స్టేజ్‌పై షెడ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

* **విద్యార్థులు పట్టుదలతో చదవాలి: మంద సంజీవరెడ్డి**

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ హాజరై విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.3 లక్షల నిధులు కేటాయించిన సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

* **విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు**

విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనకు సంస్థ ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ ల్యాండ్ వైస్ ప్రెసిడెంట్ వీర రాఘవన్, శివ బాల శ్రీనివాస్, మారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రవికుమార్, హెడ్‌మాస్టర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు,నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, శ్రీధర్ గౌడ్, మైసగళ్ల శ్రీకాంత్, ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తుల నిర్మాణాలతో డ్రైనేజీ బాధలు!

* **పెరుగుతున్న జనాభా.. కుంచించుకుపోతున్న డ్రైనేజీ వ్యవస్థ?**
* **అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి**

బోడుప్పల్, ప్రజాస్ఫూర్తి : బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు పెరుగుతున్న కొద్దీ డ్రైనేజీ సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. ఒకప్పుడు తక్కువ జనాభాకు సరిపోయేలా ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుతం పెరుగుతున్న జనాభా, అపార్ట్‌మెంట్ల సంఖ్యకు సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అపార్ట్‌మెంట్లు పెరుగుతున్నాయి.. సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు బోడుప్పల్ పరిధిలో రోజురోజుకూ బహుళ అంతస్తుల నిర్మాణాలు భారీగా పెరుగుతున్నాయి. ఒకే ప్రాంతంలో పదుల సంఖ్యలో కుటుంబాలు నివసించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో మురుగునీటి ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. అయితే అందుకు అనుగుణంగా డ్రైనేజీ పైపులైన్లు, మురుగు కాలువల సామర్థ్యాన్ని పెంచకపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిన్న వర్షానికే రోడ్లపై మురుగునీరు**

కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లడం, మురుగునీరు రోడ్లపైకి రావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షం కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రోడ్లపై నిలిచే మురుగునీటితో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడటంతో పాటు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు.

**ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం**

మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

* **అనుమతులు ఇచ్చే ముందు డ్రైనేజీ సామర్థ్యంపై దృష్టి పెట్టాలి**

బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చే సమయంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. భవనాలు పెరిగే కొద్దీ నీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, పార్కింగ్ వంటి మౌలిక వసతులను కూడా మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**అధికారులు తక్షణమే స్పందించాలి**

ఇప్పటికే ఉన్న డ్రైనేజీ సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన చోట డ్రైనేజీ పైపులైన్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, కాలువలను శుభ్రం చేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు కూడా అభివృద్ధి చేయాలని, ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుని ఘనంగా సన్మానించిన కేజీకేఎస్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ నియమితులైన సందర్భంగా కేజీకేఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.గత కొంతకాలంగా ప్రజాసేవలో ముందుంటూ పేదలు,నిరుపేదలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాంటి సేవాభావం కలిగిన సమ్మయ్య గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షులు బబ్బూరి ఉప్పలయ్య, మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కేజీకేఎస్ సొసైటీ అధ్యక్షులు మేడి ఉపేందర్,ఇనుగుర్తి సొసైటీ అధ్యక్షులు మల్లయ్య,దానసరి సొసైటీ అధ్యక్షులు చింతనూరి వెంకన్న, ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు శంకరయ్య,కాట్రపల్లి సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అప్పనపల్లి సొసైటీ అధ్యక్షులు జర్నలిస్టు యాకన్న,వెంకటగిరి సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, రంగాపురం సొసైటీ అధ్యక్షులు వీరభద్ర గౌడ్,ఉప్పరపల్లి సొసైటీ సెకండ్ అధ్యక్షులు తాండ వెంకన్న,జోగు రాములు తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు షేక్ సైదాబీ కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎంపీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; మహబూబాబాద్ మున్సిపాలిటీ 6వ వార్డు బేతోలు గ్రామానికి చెందిన ప్రముఖ భవన నిర్మాణ మేస్త్రి షేక్ యూసుఫ్ తల్లి,శతాధిక వృద్ధురాలు షేక్ సైదాబీ ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పరామర్శించారు.102 ఏళ్ల సుదీర్ఘ జీవితాన్ని పూర్తి చేసుకున్న షేక్ సైదాబీ ఎలాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేకుండా వృద్ధాప్యం వరకు ఆరోగ్యంగా జీవించడం విశేషమని మాలోత్ కవిత అన్నారు. వృద్ధాప్యం వరకు ఆరోగ్యంగా జీవించి సహజ మరణం పొందడం అరుదైన విషయమని పేర్కొన్నారు. అనంతరం షేక్ సైదాబీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాలోత్ కవిత మాట్లాడుతూ షేక్ సైదాబీ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధార యాదగిరిరావు, రాంజీ,ఖాదర్ బాబా, గద్దపాటి సంపత్, సంతోష్,ఎల్లయ్య, శ్రీధర్,రవీందర్,జానీ, మహిముద్ హుస్సేన్, ప్రతాప్,జావిద్, షేక్ గౌస్,సీతారాం,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పలికేది కమ్యూనిస్టులే



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6న ప్రారంభమైన సిపిఐ జనచైతన్య ప్రచార యాత్ర ఎనిమిది రోజులపాటు నియోజకవర్గంలో సుదీర్ఘంగా నిర్వహించి అనంతరం ముగింపు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి అధ్యక్షత వహించారు. ముగింపు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అన్ని వ్యవస్థలను బిజెపి నరేంద్ర మోడీ చోరీ చేస్తుందన్నారు. నీట్ ఎగ్జాం లీక్ చేసి విద్యార్థుల జీవితం చోరీ చేసిందని రామాలయంలో భక్తుల డబ్బులు చోరీ చేసి రామునికే ద్రోహం చేసిందని ఒకవైపు కార్పొరేషన్ బిజెపి చేస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు. మోడీ పాలనలో శ్రీరాముని భక్తులం అని చెప్పుకునే బిజెపి నరేంద్ర మోడీ పాలనలో శ్రీరామునికి రక్షణ లేకుండా పోయిందన్నారు. మోడీ పాలనలో ప్రభుత్వ సంస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇక మోడీ పాలనకు కమ్యూనిస్టులే చరమగీతం పాడుతారని తెలిపారు. బిజెపి రోజులు లెక్క పెట్టుకోవాలని వారు పోయేది శంకరగిరి మాన్యాలకే అన్నారు. మొన్న రైతులు, నిన్న విద్యార్థులే నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పారని రానున్న కాలంలో కమ్యూనిస్టులు నరేంద్ర మోడీకి బుద్ధి చెప్తారని ఇక ఓటమి తథ్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన సవ్యంగా చేయాలని ప్రజలకు అన్యాయం చేస్తే ఒకవైపు మద్దతిస్తూనే మరోవైపు పోరాడుతామని ప్రజలకు ఎవరు అన్యాయం చేసిన సిపిఐ ఊరుకోదని తస్మాత్ జాగ్రత్త అని ఒక వైపు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాగ్రత్త అని అన్నారు. సెప్టెంబరు ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇక బిజెపి పాలన అంతం కాక తప్పదని తెలిపారు.ఈ ముగింపు సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శులు బి అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, సిపిఐ నేతలు పెరుగు కుమార్,రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న, తండా సందీప్, వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్, చొప్పరి శేఖర్, బైస స్వామి, మాలోత్ రవీందర్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, కేదాసు రమేష్, భానోత్ లింగ్య నాయక్, ఎండి మహమూద్, జలగం ప్రవీణ్, కూరాకుల పాల్

# విద్యార్థులు చదువుతో పాటు, వివిధ పోటీ పరీక్షల్లో పోటీ పడేలా చదవాల్సిన అవసరం ఉంది

* **జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : విద్యార్థులు చదువుతో పాటు ,వివిధ పోటీ పరీక్షల్లో పోటీ పడేలా చదవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ బి చంద్రశేఖర్ నల్గొండ లోని బొట్టుగూడ ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫార్మ్స్ ,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.8 వ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 8 వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్ మెరిటోరియస్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్ ) పరీక్షకు హాజరు కావాలని, ఇందుకు కష్టపడి చదవాలని సూచించారు. మెరిటోరియస్ స్కాలర్షిప్ పరీక్ష ఉత్తీర్ణులైతే 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయల ఉపకార వేతనం విద్యార్థులకు వస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో ఈ పరీక్ష ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మంది విద్యార్థులకు ఈ మెరిటేరియస్ స్కాలర్షిప్ వచ్చే అవకాశం ఉందని, అందువల్ల జిల్లాలోని విద్యార్థులు బాగా చదవాలన్నారు. ఈ పరీక్షకు హాజరు కావడం వల్ల ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు మంచి అవకాశమని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ఇతర పోటీ పరీక్షలకు హాజరు కావాలన్నారు.విద్యార్థులు ఒకలక్ష్యంతో చదువుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, యూనిఫామ్స్, ఐడి కార్డ్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనా రెడ్డి, ఎంఈఓ అరుంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడాల సురేష్ కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు .

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది పని చేయాలి

* **జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : శుక్రవారం యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరీక్షలు, ప్రసూతి సేవలు, భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి విధులకు సంబంధించిన సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా, ఎవరైనా గైర్హాజరయ్యారా అని కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో (abha) లో కూడా నమోదైన వివరాలు పరిశీలించారు.సిబ్బంది మీ ప్రమాణం యాప్‌లో రోజువారీ హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. విధులకు క్రమం తప్పకుండా హాజరై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి రోజు పీహెచ్‌సీలో రోజువారీగా ఎంతమంది రోగులు ఓపీకి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు., ఓపీకి వచ్చిన ప్రతి రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మందుల నిల్వలు, పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో అందుబాటులో లేని పరీక్షలకు సంబంధించిన నమూనాలను ఏ ల్యాబ్‌కు పంపిస్తున్నారనే విషయంపై ఆరా తీశారు.ప్రతి నెల ఆసుపత్రి లో ఎన్ని డెలివరీ జరిగినవి అని , గత నెల,ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగియని, వాటిలో హైరిస్క్ గర్భిణులు ఎంతమంది ఉన్నారని తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, నిరంతర పర్యవేక్షణ, అవసరమైన చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పీహెచ్‌సీలో జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, మిగిలిన పనులను ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి మనోహర్, డాక్టర్లు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, బూట్ల పంపిణీ




గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం కోదండరామాపురం గ్రామంలోని ఎంపిపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లను పంపిణీ చేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ ముత్తమ్మ , ఉపసర్పంచ్ వెన్న శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి రామ్మోహన్ గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, మచ్చ మురళి, మచ్చ సైదులు అంగన్‌వాడీ ఆయా జానకమ్మతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.విద్యార్థులకు అవసరమైన యూనిఫాంలు, బూట్లు ప్రభుత్వం అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ వెన్నెల జ్యూయలరీ షాపును ప్రారంభించిన మేయర్



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెన్నెల జ్యూయలరీ & శారీస్ షాపును శుక్రవారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు జ్యూయలరీ వస్తువులతో పాటు పట్టు వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్స్ ఒకే చోట ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారుఎలాంటి తరుగు, మేకింగ్ చార్జెస్ లేకుండా వెండి బంగారు ఆభరణాలు అమ్మకాలు జరుపుతున్నారని, ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ, నల్లగొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు రఫీ ఉద్దీన్ హాజీ,యమ కవితా దయాకర్, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఫసాహత్ అలీ బాబా, వెన్నెల సారీస్ అధినేత చొక్కారపు వెంకన్న,మాధవి, సాయి నిఖిల్, వెన్నెల, మిర్యాల దేవేందర్, వినోద్,భజరంగ్, నిర్మల, ప్రీతి, పద్మ పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించని వారిపై చర్యలు తప్పవు

* **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ్ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్ బి ఎస్ కే బృందాల వైద్యులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలతో మాట్లాడిన అధికారి, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని,వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాను ఆర్‌బిఎస్‌కే అమలులో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులు, ఏ ఎన్ ఎంలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక



అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా G+1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్-రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం G+1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కెఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పల్లె దవఖాన ను సందర్శించిన ఐద్వా కమిటీ



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామంలో గల పల్లె దవాఖాన ను ఐద్వా కమిటీ అధ్యక్షురాలు..తంగెళ్ళ వెంకట చంద్ర పల్లెదవాఖానాలో . గల వసతులు ఎలా ఉన్నాయి వైద్యం ఎలా అందిస్తున్నారు తదితర విషయాలను అక్కడున్న సిబ్బందితో తెలుసుకొని అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంపౌండ్ వాలు, నీళ్ల సౌకర్యం కల్పించుట గురించి పల్లె దవాఖాన ఐద్వా ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ ఆస్పత్రి మూడు గ్రామాల పరిధిలో పల్లె దవాఖానగా ఏర్పడింది కీత వారి గూడెం రాయని గూడెం కాలవపల్లి గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉన్నది. దీనిలో ఒక డాక్టర్ ఉన్నారు . రోగులకు డాక్టర్లు మెడిసిన్ అందుబాటులో ఉన్నప్పటికీ వాటర్ ప్రాబ్లమ్ ఉన్నది మిషన్ భగీరథ ద్వారా ట్యాంక్ తో వాటర్ వస్తున్నవి కానీ అవి సరిగా రావు. స్మశాన వాటిక దగ్గరలో ఉన్నందున ఉన్న బోర్ వాటర్ లేదు హాస్పటల్కు అదొక న్యూసెన్సగా ఉన్నది వెంటనే ప్రహరీ గోడ నిర్మిస్తే ఈ మూడు గ్రామాల ప్రజలకు మంచి గా అందుబాటులో ఉన్న హాస్పిటల్ అని మా సర్వేలో తేలింది ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర జిల్లా కమిటీ సభ్యులు యానాల సుశీల సుందరి రమాదేవి పాల్గొన్నారు మెడికల్ డాక్టర్ సుష్మ ఏఎన్ఎం సరస్వతి హాస్పిటల్స్ సిబ్బంది సేవలు మెరుగ్గా ఉన్నాయని అక్కడ పేషెంట్స్ చెప్పడం జరిగింది.

## పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో కృషి చేయండి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మోడల్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా డి ఈ ఓ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో,పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాబోయే ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి,పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు.ప్రీ ప్రైమరీ స్థాయి నుంచే చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందిస్తూ, ఆటలు, కార్యకలాపాల ద్వారా ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని ఇన్‌స్ట్రక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు,జిల్లా సీఎంఓ సురేష్, ఏఎస్సి సంతోష్ కుమార్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు పలు అంశాలపై సూచనలు అందించారు. డిఆర్పీలు నాగముని, యాదగిరి,సుజాత, మేరీ,ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, సంబంధిత విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ లో రూ. 13 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ప్రజాస్ఫూర్తి , బైంసా : నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు నేడు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. కొండాపూర్ బైపాస్ నుండి మంచిర్యాల చౌరస్తా వరకు రూ. 13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్మల్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఈ రోడ్డును విస్తరిస్తున్నామని తెలిపారు. కొండాపూర్ బ్రిడ్జి మంచిర్యాల చౌరస్తా ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుందని, రోడ్డు విస్తరణ పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, నిర్మల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించి, సమస్యలు ఉన్న చోట్ల శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ కౌన్సిలర్లు గంజి రాజు, సూరి, విఠల్, నరేష్, శశాంక్, ఈశ్వర్ , నాయకులు జుట్టు దినేష్, తో పాటు అధికారులు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమ్యూనిటీ హల్ అధ్యక్షుడు, కోశాధికారి ఏకగ్రీవ ఎన్నిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ ను ఆనాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రభుత్వం 1970లో ఎస్సీ కులాలకు ఇందిరమ్మ ఇల్లులు కటించి, కొంత స్థలము కమ్యూనిటీ హాల్‌కు కేటాయించారు.దీని అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రన్న, ఎమ్మెల్యే మాలోత్ కవితక్క,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, వీరు అందరు మంచి మనసుతో సహాయం చేశారు. ఇంక కొంత అభివృద్ధి జరగాల్సిన ఉంది. ఇంక అభివృద్ధి జరగాలి అంటే ఒక కమిటీ ఉండాలని నిర్ణయించుకొని ఈ రోజు 55 సంవత్సరాల తరువాత ఈ కమిటీని ఎన్నుకోవడం సంతోషమన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దైద వెంకన్న మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడిన నాటి నుంచి మొదటి సారి కమిటీ వేసి దైద వెంకన్నను మొదటి అధ్యక్షున్ని ఎన్నుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. మా కులస్థుల సమక్షంలో అధ్యక్షులు.కోశాధికారి పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకోని మాకు బాధ్యతలను అప్పగించడం జరిగింది.ఈ కమ్యూనిటీ హాల్‌ను మరింత అభివృద్ధి చేసి,భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడే విధంగా ఒక ప్రణాళికతో ముందుకు తీసుకపోనాని అన్నారు. అనంతరం అధ్యక్ష. కోశాధికారిని. కమిటీ వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు,కార్యదర్శులు, ఉపాధ్యక్షులు,యూత్ కమిటీ,కమిటీ సభ్యులు పాల్గన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 79 వసంతాలు పూర్తి చేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 15న ఉదయం 9 గంటలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9.08 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, 9.09 గంటలకు జాతీయ గీతాలాపన ఉంటుంది.అనంతరం పోలీసు గౌరవ వందనం, పరేడ్, మార్చ్‌పాస్ట్ నిర్వహిస్తారు. ఉదయం 9.50 నుంచి 11 గంటల వరకు ముఖ్య అతిథి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇవ్వనున్నారు. అనంతరం విద్యార్థులు, కళాబృందాల ఆధ్వర్యంలో దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తారు. ఉదయం 11 గంటలకు జాతీయ గీతావళి, 11.04 గంటలకు జాతీయ గీతంతో ప్రధాన వేడుకలు ముగుస్తాయి. అనంతరం 11.05 గంటలకు ఐడీఓసీ ప్రాంగణంలో ముఖ్య అతిథి మొక్క నాటనున్నారు. మధ్యాహ్నం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నారు.

## ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో చైర్మన్ గా చల్లా శ్రీకాంత్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా మండల వైస్ చైర్మన్ గా సీనియర్ నాయకుడు తుపాకుల శేఖర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇరువురిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి స్థానిక ఎమ్మెల్యే గెలుపులో మండలాల వారిగా తన వంతు కృషిని అందజేసిన శ్రీకాంత్ రెడ్డి అదే విధంగా తుపాకుల శేఖర్ లకు తగిన గుర్తింపు లభించడం పట్ల పార్టీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒకరు కష్టపడితే అందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, చిలకమర్రి గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పలు గ్రామాల రైతులు తదితరులు సన్మానించారు.

## హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేద్దాం

*** సంకినేని వెంకటేశ్వరరావు**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల పిలుపు మేరకు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" (ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సూర్యాపేటలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది.బిజెపి సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు సూర్యాపేటలోని తన నివాసంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశభక్తి భావన ఉట్టిపడేలా జరిగిన ఈ కార్యక్రమంలో జెండా వందనం సమర్పించి, భారతావనికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చిన "హర్ ఘర్ తిరంగా" ఉద్యమం ప్రతి ఒక్కరి గుండెల్లో దేశభక్తిని నింపుతోందని కొనియాడారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేసి, ఈ మహోద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## హల్ద్వానీ ఘటనకు నిరసనగా కాంగ్రెస్ మార్చ్, సత్యాగ్రహం




జనగామ, ప్రజాస్ఫూర్తి : ఏఐసీసీ పిలుపు మేరకు హల్ద్వానీ ఘటనకు నిరసనగా, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు సంఘీభావంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వ ర్యంలో మార్చ్, సత్యాగ్రహం నిర్వహిం చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. శుక్రవా రం సాయంత్రం బస్టాండ్ చౌరస్తా లోని డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ రాజ్యాంగ విలువలు, సమాన త్వం, సామాజిక న్యాయం, మానవ గౌ రవ పరిరక్షణ కోసం కార్యక్రమం చేపడు తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగికి ఘన సన్మానం



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ఆదుర్తి నాగరాజు నీటిపారుదల శాఖలో సీనియర్ అసిస్టెంట్ అంగడిపేట డివిజన్ నందు పని చేస్తూ శుక్రవారం పదోన్నతి పై పర్యవేక్షకుడిగా నీటిపారుదల శాఖ సర్కిల్ నల్లగొండ ఆఫీస్ జీవి గూడెం నందు జాయిన్ అయిన సందర్భంగా ఆయన ను తోటి ఉద్యోగులు సిబ్బంది సగర్వంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మేడి జయరావ్ మరియు సహ అధ్యక్షులు సిహెచ్ మహేష్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి కె శాంతి మమత సూపర్డెంట్ ఎండి యూనస్ టింగో వైస్ ప్రెసిడెంట్ సూపర్డెంట్ జానయ్య ఏఈ రాజరత్నం ఎన్ టి పి ఏ గురువయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

# మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

*** జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీమాంధ్ర చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్ నడపొద్దు

* మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సీమాంధ్ర పాలకులు.. సీమాంధ్ర మీడియా చెప్పు చేతల్లో.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం నడపవద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆత్మగౌరవం కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణను తెచ్చుకున్నామని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కూడా కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని తెలిపారు. కానీ, బయట నుండి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే చెప్పానన్నారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయం గుర్తు చేశానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలన్నారు. ప్రజా పాలన అంటే పేదల కోసం పని చేయాలని, పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో పూలే దంపతుల విగ్రహావిష్కరణ

* పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : సామాజిక సంస్కర్తలు మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్‌లోని ఐమ్యాక్స్ సర్కిల్ ఎదురుగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఆర్. కృష్ణయ్య, సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, మందుల సామేల్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పూలే దంపతుల సేవలను స్మరించుకున్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను సమాజంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం సమీపంలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సామాజిక సంస్కరణల చరిత్రకు గుర్తుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్ . పద్మ తెలిపారు. ఇజ్రాయెల్‌లో హోమ్ బేస్ కేర్‌గివర్‌కు భారీ డిమాండ్ ఉందని, ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అభ్యర్థుల వయోపరిమితి 25 నుంచి 45 సంవత్సరాలు, విద్యార్హత ఏఎస్ఎస్, పీఎస్, డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్, బీఎస్సీ నర్సింగ్ ఉన్నవారు అర్హులన్నారు. అభ్యర్థులకు ఇంటర్మీడియట్ స్థాయి అంగ భాష ప్రావీణ్యం ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన భారతీయ అధికారి సంస్థ నుంచి నర్సింగ్‌లో డిప్లొమా, శిక్షణ సర్టిఫికేట్ ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత కోర్సు 2 సంవత్సరాల నర్సింగ్ అనుభవం తప్పనిసరి అన్నారు. జీతం నెలకు సుమారుగా రూ.1,86,000, ప్రారంభ ఒప్పంద కాలం 2 సంవత్సరాలు ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం, దరఖాస్తు ప్రక్రియ కోసం టామ్‌కామ్‌ను సంప్రదించవచ్చని లేదా ఫోన్ నంబర్ 0835524946కు సంప్రదించాలని సూచించారు. తమ దరఖాస్తులు tomcomglobal@gmail.com కు పంపవచ్చు అన్నారు.

# అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: రామభక్త భజన పరివార్ అధ్యక్షులు సతీష్ పటేల్ మెదక్ పట్టణంలో 15 ఆగష్టు 2026 శనివారం రోజున సాయంత్రం 05:30 ని॥లకు స్థలం: శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, చమాన్,లో రామభక్త భజన పరివార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగే సామూహిక భజన కార్యక్రమంలో హిందు బంధువులు అందరూ కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో విచ్చేసి భజన కార్యక్రమాన్ని విజయవంతం చేసి హిందువుల ఐక్యతను చాటుకుందామన్నారు. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి పృథ్వీ రాజ్, ప్రతాప్ రెడ్డి, కోశాధికారి రోహన్ గౌడ్,అభినయ్ చారి,కార్యదర్శి లోకేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ ఊరడి భరత్,నవీన్ గౌడ్ కార్యవర్గ సభ్యులు గుండు రమేష్, సాయిరాం ఎల్లంకి శ్రీను పాల్గొన్నారు.

# వందేమాతరం ఆలపించడం.. తప్పనిసరి బాధ్యత

- చౌటుప్పల్ లో ఘనంగా తిరంగా ర్యాలీ
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించడం.. దేశంలోని ప్రతి పౌరుని తప్పనిసరి బాధ్యత అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను జాతీయ జెండా ప్రాముఖ్యత దేశభక్తి జాతీయ సమైక్యత గురించి వివరించారు. బస్టాండు ఆవరణ నుంచి ప్రారంభమైన ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్రం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ ఐక్యతను కాపాడుతూ భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం యొక్క ప్రాముఖ్యతను కాపాడుకుంటూ, స్వాతంత్ర సమరయోధుల త్యాగాల తోటి ఏర్పడ్డ భారత స్వాతంత్రాన్ని ప్రజలకు సేవ చేయాలనే వికసిత్ భారత్ అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారన్నారు. యువత విద్యార్థులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులని విద్యతో పాటు దేశభక్తి క్రమశిక్షణ సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. తిరంగా ర్యాలీ ద్వారా దేశభక్తి జాతీయ సమైక్యత ఐక్యత భావాన్ని ప్రజలలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. ర్యాలీ సందర్భంగా భారత్ మాతాకీ జై, వందేమాతరం దేశభక్తి నినాదాలతో చౌటుప్పల పట్టణం మార్మోగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు మరియు ఉత్సాహభరిత భాగస్వామ్యంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూడల బిక్షం గౌడ్, సీనియర్ నాయకుడు రమణగోని శంకరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కల రాజు యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకుని మల్లేశం యాదవ్, ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, బీజేవైఎం సీనియర్ నాయకులు దిండు భాస్కర్, పబ్బు వంశీ, చింతపల్లి వినయ్ రెడ్డి, పందుల శరత్, వరగంటి భాను ప్రకాష్ గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, గుండ్ల శంకరయ్య, మన్నె ప్రతాపరెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు యాదయ్య గౌడ్, ఊడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, కాయితి రమేష్, బాతరాజు సత్యం, సర్పంచులు తంగళ్ళ వెంకటేశం, నందగిరి వెంకటేశం, ఉపసర్పంచులు బోయ సదానందం, చెరుకు శివ, గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్, బాలరత్నం, కంచర్ల వెంకట్ రెడ్డి, వనం ధనంజయ, ఉష్కాగుల నాగరాజు, లగ్గోని పాండు, కానుగు శేఖర్, కడారి నందకిషోర్, వెంకట్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీగా పని చేస్తూ.. భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

:- శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: దేవాలయ పాలకవర్గ సభ్యులు నిజాయితీగా పని చేస్తూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి నూతన దేవాలయం పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ గా బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు వరకల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ నాయక్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దేవాలయ అర్చకులు, నూతన దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభం, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీరు నిజాయితీగా పని చేయాలని.. మీ సమస్యలు నేను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దేవుడి విషయంలో నిజాయితీగా పని చేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు. అనంతరం నూతన చైర్మన్, ధర్మకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, భక్తులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలను ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సీజ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా నెంబర్ ప్లేట్ లేని 10 ద్విచక్రవాహనాలను గుర్తించారు. ఇందులో ఏ ఒక్క వాహనానికి కూడా నెంబర్ ప్లేట్లు లేనందున అక్కడికక్కడే ఆయన సీజ్ చేశారు ఇంకా హెల్మెట్ ఇన్సూరెన్స్ లేని వాహన యజమానులను గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ప్రమాణాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని సూచించారు ట్రాఫిక్ ప్రమాణాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ప్రస్తుత వాతావరణ, నీటి లభ్యత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని రైతులు ఈ వానాకాలంలో వరి పంట సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. వరి సాగుకు అవసరమైన నీరు, అందుబాటులో ఉండే పరిస్థితి లేకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బోర్లలో ప్రస్తుతం నీరు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉందని, అదే విధంగా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని 22 రకాల ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తోందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పంటలను కొనుగోలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తమ పరిధిలో 500 ఎకరాల వరి సాగు విస్తీర్ణాన్ని ఆరుతడి పంటల వైపు మళ్లించేలా రైతులకు అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు అధికారుల సూచనలు పాటించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంచుకుని, పంట వేయాలని కలెక్టర్ కోరారు.

# సర్ ఫేజ్1 రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : సర్ ఫేజ్ 1 ప్రక్రియపై నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొని సర్ ప్రక్రియపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కోఆర్డినేటర్, పార్లమెంట్ కోఆర్డినేటర్‌లు కూడా పాల్గొన్నారు.

# కూసుమంచి ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న స్కూల్ ఎలక్షన్స్

* ఓటింగ్ పై అవగాహన కోసమే ఎలక్షన్స్ ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి




కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: ఎటు చూసినా కోలాహలం.. బారులు తీరిన ఓటర్లు.. కిటకిటలాడిన క్యూ లైన్లు అభ్యర్థుల ఆందోళన నువ్వా.. నేనా అన్నట్లు ఓటింగ్.. ఏజెంట్ల సందడి మందకొడిగా ప్రారంభమై ఊపందుకున్న పోలింగ్.. అధికారుల హడావిడి.. వైద్యశాఖ శిబిరం.. హెల్ప్ డెస్క్.. ఉన్నతాధికారుల విజిటింగ్.. పోలీసుల చర్యలు.. ఓటింగ్.. లెక్కింపు.. గెలుపు ఉత్సాహం.. ఉత్కంఠతో శుక్రవారం మొత్తంగా కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం చూస్తుంటే.. అక్కడ నిజమైన ఎన్నికలు జరుగుతున్నాయా అన్నంతగా వాతావరణం నెలకొంది. ప్రజాస్వామ్య విలువలు , సహకారం, సమాజం పట్ల బాధ్యత , ప్రజాస్వామ్య విధానం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో కూసుమంచి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పాఠశాల ఎలక్షన్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులంతా ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉదయం 10:30 గంటలనుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. సాధారణ ఎన్నికల మాదిరిగా ఓటర్ లిస్ట్ ప్రకటించి, తరగతి ఆయా సెక్షన్లకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ ముద్రించడం, పోలింగ్ ఏజెంట్ల ఏర్పాటు, పోలింగ్ అధికారి, అసిస్టెంట్ పోలింగ్ అధికారుల నియామకంతో సాధారణ ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోకుండా ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో తీసుకునే జాగ్రత్తలు, ఏర్పాట్లు, సిబ్బంది మొత్తం ప్రక్రియ కొనసాగించి ఎలక్షన్ కొనసాగించడంతో సాధారణ ఎన్నికలలో పోలింగ్ పై పూర్తి అవగాహన కలిగినట్లయింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా విద్యార్థులతో నామినేషన్ లు దాఖలు చేయడం, ఉపసంహరణ నిర్వహించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, పోలింగ్ అధికారులను నియమించారు. రెండు రోజుల పాటు ప్రచారం నిర్వహించారు. ఎన్నికల అధికారులు నామినేషన్లు పరిశీలించారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ మాక్ ఎలక్షన్స్ ద్వారా విద్యార్థులు ఓటరుగా, అభ్యర్థులుగా మారి ప్రచారం నిర్వహించే విధానాన్ని వివరించారు. దీని ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి నట్లైంది. విద్యార్థులు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం చాలా బాగుందని తెలియజేశారు. మధ్యాహ్నా కౌటింగ్ నిర్వహించారు. ఈ మాక్ ఎలక్షన్స్ వల్ల పాఠశాల ప్రాంగణం ఎన్నికల హోరాహోరీనీ తలపించేలా ఓటర్లు, ఏజెంట్లు, బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ పోలింగ్ స్టేషన్, ఇలా ప్రతి అంశం వాస్తవ ఎన్నికలను నిర్వహించే విధానంలోనే తీర్చిదిద్దారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు భద్రత పరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు అని భవిష్యత్తులో ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విధానాల పట్ల విద్యార్థుల ప్రాథమిక అడుగుల కోసం విద్యార్థులకు చిన్ననాటి నుండే ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కలిగించడం కోసం ఈ మాక్ ఎన్నికలు పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఎస్డీ నూర్జహాన్, శ్రీలక్ష్మి, హరీశ్, నరేశ్ ప్రధాన భూమిక పోషించారు. ఉపాధ్యాయులు వారికి సహకరించారు.

# సొసైటీలో రుణం తీసుకున్న ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

*** సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం సహకార సంఘం కార్యాలయం నందు కార్యవర్గ సభ్యుల సమావేశం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పంట రుణం తీసుకున్న రైతులకు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని , గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకొని అనుకోకుండా ఎవరైనా చనిపోతే ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ కవరేజీ కలదని , ఎఫ్ పిఓ కింద మన సంఘం 750 మంది దగ్గర 2000 చొప్పున 15 లక్షలు వసూలు చేసి బ్యాంకు నందు జమ చేయడం జరిగింది అట్టివాటికి కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కింద 15 లక్షలు జమ చేస్తుందని వచ్చిన వాటితో సుజాతనగర్ నందు పురుగు మందుల వ్యాపారము చేయుటకు నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు చంద్రగిరి శ్రీనివాసరావు , కర్ణాటకపు రామచంద్ర రావు , తీట్ల విజయ కుమారి , సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తొలి శుక్రవారం పూజలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలోని గౌతమ్‌పూర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు , పూజలు ఆలయ పూజారి అనిల్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు నిర్వహించగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ శ్రావణమాసం హిందూ సంప్రదాయాలలో అత్యంత పవిత్రమైన మాసమని , శ్రావణమాసంలో అమ్మవారిని , పరమేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని ఆలయ పూజారి అన్నారు . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# స్వాతంత్ర్య వేడుకలకు పటిష్ట భద్రత

*** మెదక్‌లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లు, కలెక్టరేట్, కోర్టు ప్రాంగణంతో పాటు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, పరిసరాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఎస్సై విట్టల్, హెడ్ కానిస్టేబుళ్లు ఫస్సియొద్దీన్, రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, దుర్గ ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించా రు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కా న్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి కలెక్టర్ వివిధ శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం ని ర్వహించారు. 15న సమీకృత జిల్లా కా ర్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించనున్న వేడుకలకు సంబం ధించిన ఏర్పాట్లను సమీక్షించారు. పోలీ సు శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కిం గ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతీయ జెండా ఆవిష్క రణ నిబంధనలు, ప్రభుత్వ ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రజలు, విద్యార్థులు, అతిథుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు,పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, సౌండ్ సిస్టం తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించా రు. ఎన్.సీ.సీ, ఎన్.ఎస్.ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను కార్యక్రమా ల్లో భాగస్వామ్యం చేయాలని, దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కా ర్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ప్రగతిని ప్రతిబింబించేలా జిల్లా అభివృద్ధి వివరా లతో పుస్తకాన్ని సిద్ధం చేయాలని తెలి పారు.

# ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన భీమిరెడ్డి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: రాబోయే భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ వాహనాలదేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నేలకొండపల్లి రోడ్డు నందు ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంధన భారానికి ఎలక్ట్రికల్ బైకు వాడకంతో చెక్ పెట్టొచ్చని అన్నారు రానున్న భవిష్యత్తు వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ఎలక్ట్రికల్ బైకులనే వాడేందుకు ప్రభుత్వాలు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకుడు గడ్డం భూపాల్ ను ప్రత్యేకంగా అభినందించారు. సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో ఎలక్ట్రికల్ వాహనాలను ఏర్పాటు చేసినందుకు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భూపాలను ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన వాహనాలను విక్రయించి వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాకుడు భూపాల్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే ధరల్లో 46వేల నుంచి వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాహన కొనుగోలుదారులకు రుణ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. ఎంచుకున్న వాహనం ధరను బట్టి రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్, మాజీ సర్పంచులు, కూసుమంచి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

*** సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్**




జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్ అన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా శుక్రవారం సిపిఐ ప్రచార యాత్ర లో భాగంగా షాపూర్ నగర్ బస్ స్టాప్ వద్ద ముగింపు సభ సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి తరపున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసఫ్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక బ్రిటిష్ పాలనలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడిదారీ యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా కార్మిక నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. కార్మికులు సమ్మెహక్కును ఉద్యోగ భద్రతను కనీస వేతనాల హక్కులను ప్రమాదవశాత్తు బీమా పొందే హక్కును సంఘాలను స్థాపించిన హక్కులను కోల్పోయిందని పైకి మంచిగా కనిపించినప్పటికీ లోపలి సారమంతా యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా బిజెపి నరేంద్ర మోడీ చేసి వ్యాపారస్తులకు తమ భక్తిని చాటాయని విమర్శించారు. జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ బిజెపి , నరేంద్ర మోడీ ఎన్నికల్లో వస్తున్న విజయాలను చూసి గర్వంతో తాము ఏమి చేసినా ప్రజలు తిరగబడరని నియంతృత్వ పోకడలకు పోయి అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయి అంతిమంగా బిజెపికి వ్యతిరేకంగా పోరాడడం ప్రారంభించారని దానికి నిదర్శనమే ఢిల్లీలో జరిగిన విద్యార్థి ఉద్యమం అని అన్నారు. విద్యార్థి ఉద్యమంతో దిగివచ్చిన బిజెపి నరేంద్ర మోడీ అయోధ్య రామాలయంలో జరిగిన దొంగతనాన్ని గురించి మాట్లాడట్లేదని ఇదే వారికి రాముని పైన దేవుని పైన హిందుత్వం పైన ఉన్న ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. ఈ ప్రచార యాత్రలో దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు జిల్లాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి ఏ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహారెడ్డి , శాఖ కార్యదర్శి బక్కరి మల్లేష్,సిపిఐ నాయకులు శ్రీనివాస్ , మల్లేష్ మహేందర్,రమేష్,ప్రసాద్ నాయక్, భీమేష్ ,కనకయ్య, రమేష్, కిష్టయ్య, వీరయ్య,మజ్జి గౌరీ,పవన్ భీమేష్,లతో పటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీ

*** చాకచక్యంగా దొంగను పట్టుకున్న ఎస్సై లక్ష్మారెడ్డి, బృందం.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్రామానికి చెందిన సున్నం రవీందర్ రెడ్డి ఇంటి పైకప్పు సిమెంట్ రేకులను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, బీరువాను పగలగొట్టి నలభై వేల నగదును దొంగిలించిన కేసులో హుస్నాబాద్ ఎస్సై పి లక్ష్మారెడ్డి తన సిబ్బందితో దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు. నేరస్తుడు కాసాని శివరాజు.మహమ్మాదాపూర్ గ్రామానికి చెందిన వాడని అతని వద్ద నుండి 40 వేల నగదు మరియు ఒక ఆటోను స్వాధీనం చేసుకుని, నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచడం జరిగిందని హుస్నాబాద్ సిఐ కె శ్రీధర్ తెలిపారు. ఈ నేరస్తుడిని నేరస్తుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై లక్ష్మారెడ్డి ని మరియు కానిస్టేబుల్ సంజీవ్ ని సీఐ అభినందించారు.

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలి

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో వ్యవ సాయ రంగ అభివృద్ధికి, రైతులకు అవ సరమైన ఆర్థిక సహకారం అందించేం దుకు బ్యాంకులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా సూచించారు. శుక్రవారం కలెక్ట రేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సమన్వ య సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరి గింది.సమావేశంలో బ్యాంకుల వారీగా రుణ లక్ష్యాలు, వ్యవసాయ-పంట రు ణాల పంపిణీ, ప్రభుత్వ పథకాల అమ లు, రుణాల పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కా ర్డు (కేసీసీ), పంట రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాం కర్లను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి, వారి జీవనోపాధి కార్యకలాపాలను బలోపేతం చే యాలని సూచించారు. అర్హులైన సం ఘాల రుణ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరి ష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ సం క్షేమ పథకాల లబ్ధిదారులకు డిబిటి,ఖా తాల అనుసంధానం తదితర బ్యాంకిం గ్ సేవల్లో ఇబ్బందులు లేకుండా సంబం ధిత శాఖలు సమన్వయంతో పని చే యాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని, బ్యాంకింగ్ సేవలు తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదే శించారు. బ్యాంకుల పనితీరును స్కోర్ కార్డు ఆధారంగా నిరంతరం పర్యవేక్షిం చి, వెనుకబడిన బ్యాంకులు నిర్దేశిత ల క్ష్యాలను సాధించేలా కార్యాచరణ రూ పొందించాలని తెలిపారు. వ్యవసాయం, చిన్న వ్యాపారాలు,స్వయం సహాయక సంఘాలు తదితర రంగాల్లో రుణాల మంజూరు, పంపిణీ ప్రక్రియను వేగవం తం చేయాలని స్పష్టం చేశారు. సమావే శంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రతిభ, డీ ఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, ఏడీ ఎస్సీ కార్పొరే షన్ మాధవీలత, వివిధ బ్యాంకుల ప్రతిని ధులు, నాబార్డ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*** మహిళలు, బాలికల భద్రతకు భరోసా కేంద్రం కీలకం**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : మహిళలు, బాలికలు , చిన్నారులు లైంగిక హింసకు గురైన సందర్భాల్లో వారికి అండగా నిలుస్తూ, పోలీస్, వైద్య, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ వంటి సమగ్ర సేవలను ఒకే వేదిక ద్వారా అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నల్గొండలోని భరోసా కేంద్రాన్ని సందర్శించి, కేంద్రం ద్వారా బాధితులకు అందిస్తున్న వివిధ సేవలను పరిశీలించారు. భరోసా కేంద్రం సిబ్బందితో మాట్లాడి మహిళలు, బాలికలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోలీస్ సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.భరోసా కేంద్రంలోని కౌన్సెలింగ్ గదులు, బాధితులకు అందిస్తున్న సహాయ సేవలు, కేసుల నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. బాధితులకు సత్వర సహాయం అందించడంతో పాటు, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ భరోసా కల్పించాలని సిబ్బందికి సూచించారు. బాధితులు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా తెలియజేసే విధంగా సానుకూలమైన, నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. బాధిత మహిళలు, బాలికలు మరియు చిన్నారుల పట్ల సానుభూతి, గోప్యత, గౌరవంతో వ్యవహరిస్తూ వారికి అవసరమైన పోలీస్, వైద్య, న్యాయ , మానసిక సహాయాన్ని సత్వరమే అందించాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాల కేసుల్లో బాధిత చిన్నారుల మానసిక స్థితిని దృష్టిలో ఉంచుకుని చైల్డ్ ఫ్రెండ్లీ విధానంలో విచారణ, కౌన్సెలింగ్ మరియు ఇతర సహాయ సేవలను అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా సంబంధిత పోలీస్ అధికారులు, వైద్య, న్యాయ , ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి కేసును సున్నితమైన అంశంగా పరిగణించి, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, అవసరమైనప్పుడు చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు బాధితులకు నిరంతరం సహకారం అందించాలని ఎస్పీ గారు తెలిపారు. కేసుల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ బాధితులకు న్యాయం జరిగే వరకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు.భరోసా కేంద్రం బాధితులకు "అండగా నిలిచే కేంద్రంగా" పనిచేయాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఎస్ఐ అమీన్, ఎస్ఐ గౌస్, ఏఎస్ఐ అబేదా, శ్రీనివాస్, భరోసా కేంద్రం కోర్డినేటర్ నళిని,సిబ్బంది, సంబంధిత పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు, ప్రత్యేక అధికారులు హాజరు కావాలన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, , తహసీల్దార్లు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాలపై సమీక్షించారు.ఇకపై ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని ,ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరించాలని,ప్రజావాణికి వచ్చే ప్రతి వ్యక్తి సమస్యను అధికారులు ఓపికగా విని అర్థం చేసుకోవాలని, ప్రజల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజావాణిలో పాల్గొనని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టెంట్లు, టేబుల్లు, కుర్చీలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రజావాణి ముగిసిన తర్వాత అధికారులు సమీక్ష నిర్వహించి, ఆ వారం వచ్చిన దరఖాస్తులపై శాఖల వారీగా చర్చించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో సర్పంచులకు కూడా సమాచారం అందించాలని సూచించారు.మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదులను సమీక్షించి ప్రజలకు సరైన సమాధానం ఇవ్వాలని, అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని అందిస్తూ సమస్య పరిష్కారమయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించాలని,ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని,మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి సంబంధించి సాంకేతికంగా అందరూ అనుసంధానం అయ్యేలా మొబైల్ లింక్ ఏర్పాటు చేయాలని, ఎంపీడీవోలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితర అధికారులు లింక్‌ను ఓపెన్ చేసుకొని కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలే ప్రభుత్వానికి ముఖ్యమని, వారి సమస్యలను పరిష్కరించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజలు సులభంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



# ప్రెగ్నెన్సీతోనే షూటింగ్

యశ్ హీరోగా నటించిన టాక్సిక్ మూవీతో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కన్నడ ఇండస్ట్రీలోకి తొలి అడుగు వేయబో-తుంది. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ మూవీలో నదియా అనే బోల్డ్ రోల్‌లో కియారా కనిపించనుంది. టాక్సిక్ ఫస్ట్ సింగిల్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోతపై ట్రోల్స్ రావడంతో ట్రైలర్‌తో వాటికి చెక్ పెట్టింది. ఇటీవల రిలీజైన ట్రైలర్‌లో కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా మల్టీపుల్ షేడ్స్‌లో కియారా క్యారెక్టర్ కనిపించింది. కియారా హార్డ్‌వర్క్‌పై హీరో యశ్ మాట్లాడారు. షూటింగ్ టైమ్‌లో తను ప్రెగ్నెంట్‌గా ఉండి కూడా డూప్‌లు లేకుండా పనిచేసింది. స్క్రీన్‌పై ఆమె యాక్టిం-గ్‌కు ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అవుతారు. నేను, డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ ఆమెకు ఓ బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా పనిచేశాం అని యశ్ తెలిపారు. ఈ మూవీ ఆగస్ట్ 26న పాన్ ఇండియన్ లెవెల్‌లో ఆరు భాషల్లో రిలీజ్ కాబోతుంది.





# కల్నల్ వెంకట్‌రెడ్డి ఆగయా

విక్టరీ వెంకటేష్ సినీ ప్రయాణం ప్రారంభమై నేటితో 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన ఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్ ఇచ్చాడు దగ్గుబాటి హీరో. ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మల్టీస్టారర్ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీ నుంచి శుక్రవారం వెంకటేష్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆర్మీ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ లుక్‌లో ఆయన కనిపిస్తున్నారు. ఓ ఎస్‌యూవీ పక్కన నిల్చున్న రగ్గ్‌డ్ లుక్‌లో వెంకటేష్ కనిపించడం ఈ పోస్టర్‌లో ఆసక్తిని పంచుతోంది. లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి అనే పాత్రలో వెంకటేష్ నటిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఉగ్రవాద నిర్మూలనకు పాటుపడే ఆర్మీ అధికారిగా ఆయన పాత్ర సాగనున్నట్లు సమాచారం. బందీలను విడిపించడంలో నిష్ణాతుడిగా అతడి పాత్ర సాగుతుందని పోస్టర్ ద్వారా అతడి క్యారెక్టరైజేషన్ గురించి రివీల్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నందమూరి కళ్యాణ్‌రామ్ మరో హీరోగా నటిస్తుండగా కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా కనిపించబోతున్నారు.

# రచయిత్రి పాత్రలో కయదు

నితిన్ హీరోగా 'అలియాస్ రుక్మిణి' పేరుతో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ రాబోతోంది. దండోరా ఫేమ్ మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఇటీవల పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ సినిమా హీరో, సాంకేతిక నిపుణులతో షూటింగ్ వివరాలను రివీల్ చేసిన మేకర్స్ హీరోయిన్ ఎవరన్నది మాత్రం వెల్లడించలేదు. ఈ రొమాంటిక్ మూవీలో నితిన్‌కు జోడీగా రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరగ్గా ఆ ప్లేస్‌లో కయదు లోహర్‌ను హీరోయిన్‌గా మేకర్స్ ఫైనల్ చేశారట. ఇందులో రచయిత్రిగా కయదు కనిపించనుందట. భార్యాభర్తల అనుబంధానికి ఓ థ్రిల్లర్ ఎలిమెంట్‌ను జోడించి ఈ మూవీ రూపొందనున్నట్లు సమాచారం. ప్రస్తుతం నానితో ప్యారడైజ్ సినిమా చేస్తోంది కయదు.

# శర్వానంద్‌పై తలసాని క్లాప్




జార్జ్ క్రిష్ సినిమాతో వచ్చే ఏడాది పండుగ బరిలో నిలవబోతున్నాడు శర్వానంద్. శ్రీనువైట్ల దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ మూవీ శుక్రవారం గ్రాండ్‌గా లాంఛ్ అయ్యింది. ప్రారంభ వేడుకకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హీరో శర్వానంద్‌పై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి క్లాప్ కొట్టారు. శర్వానంద్‌కు జోడీగా ప్రీతి ముకుందన్, భాగ్యశ్రీ బోర్సేలలో ఒకరు హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ వీక్ నుంచే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఈ మూవీని వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర జార్జ్ క్రిష్ సినిమాను నిర్మిస్తుండగా అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# శనార్తితో వస్తోంది

ఫోక్ సింగర్ కమ్ డ్యాన్సర్ నాగదుర్గ హీరోయిన్‌గా బిజీ అవుతోంది. ఇడుపుకాయితం తర్వాత మరో తెలంగాణ సినిమాలో హీరోయిన్‌గా సందడి చేయబోతోంది. రాజు వెడ్స్ రాంబాయి హీరోతో ఆడిపాడనుంది. అఖిల్ రాజ్, నాగదుర్గ హీరోహీరోయిన్లుగా తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న శనార్తి మూవీ శుక్రవారం అఫీషియల్‌గా లాంఛ్ అయ్యింది. ప్రీ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో హీరోయిన్ చేతికి కుంకుమ, హీరో చేతికి పుసుపు రాసి ఉండటం ఆసక్తిని పంచుతోంది. వారి చేతికి కంకణాలు కనిపిస్తున్నాయి. ఒకరి చిటికెన వేలును మరొకరు పట్టుకొని కనిపిస్తున్నారు. షూటింగ్ శుక్రవారం నుంచి మొదలైనట్లు సమాచారం. శనార్తి మూవీతో గణేష్ రాజ్ ఉప్పునూతి డైరెక్టర్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.